క్లుప్తంగా

సమస్యలు పరిష్కరించాలని వినతి

సారవకోట: తమ సమస్యలు పరిష్కరించాలని విశ్రాంత ఉద్యోగులు తహసీల్దార్ ప్రవల్లికాప్రియకు సోమవారం వినతిపత్రం అందించారు. బుడితి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పలువురు విశ్రాంత ఉద్యోగులకు నెలవారి పింఛన్ సకాలంలో అందడంలేదని, దీంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు నిక్కు హరిసత్యం, ప్రధాన కార్యదర్శి ఆనెం చంద్రశేఖరరావు, విశ్రాంత ఉద్యోగులు గుణుపురం రామారావు, చిన్నాల మాధవరావు, పొన్నాన జగ్గారావు తదితరులున్నారు.

ఓటమిని ముందే అంగీకరించిన విపక్షాలు



మాట్లాడుతున్న బీసీ కార్పొరేషన్ల డైరెక్టర్లు

పోలాకి: రాష్ట్రంలో ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నప్పటికీ విపక్షాలు ముందే తమ ఓటమిని అంగీకరించాయని రాష్ట్ర శిష్టకరణ, కళింగకోమటి కార్పొరేషన్‌ల డైరెక్టర్లు సదాశివుని కృష్ణ, పాట్నూరు సాయిప్రసాద్ అన్నారు. పోలాకి మండల కేంద్రంలో వీరు సోమవారం విలేకర్లతో మాట్లాడారు. విపక్ష పార్టీలన్నీ కలవకపోతే సీఎం జగన్‌ను ఎదుర్కోవటం కష్టమని చంద్రబాబు లాంటి నాయకుడు చేస్తున్నారంటే వైఎస్సార్‌సీపీ గెలుపును అంగీకరిస్తున్నట్లేకదా అని ప్రశ్నించారు. ప్రభుత్వం ప్రజల రక్షణ కోసం బాధ్యతాయుతంగా విడుదల చేసిన జీఓ–1పై విమర్శలు చేస్తున్నవారిలో చాలామందికి జీఓలో ఏముందో తెలియదని ఎద్దేవా చేశారు. పేదల సంక్షేమం కోసం చిత్తశుద్ధిగా పనిచేస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి పార్టీలకు అతీతంగా ప్రజలు మద్దతుగా నిలుస్తున్నారన్నారు. వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు కణితి కృష్ణారావు ఉన్నారు. ఉరజాం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు కణితి తవుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించారు.

మత్తు పదార్థాలతో జీవితాలు నాశనం

ఆమదాలవలస: యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని ఆమదాలవలస ఎస్ఈబీ పోలీస్ స్టేషన్ ఎస్ఐ టి.హేమమందిర అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ పీఓ జె.రవిబాబు ఆధ్వర్యంలో సోమవారం మాదకద్రవ్యాల నివారణ వారోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు మంచి అలవాట్లు అలవర్చుకోవాలని సూచించారు. ఎస్ఈబీ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు వేలం

పొందూరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో కూలి ఉన్న భారీ చెట్టును ఈ నెల 10వ తేదీన వేలం వేయనున్నామని ఎంపీడీఓ సీపాన హరిహరరావు సోమవారం తెలిపారు. జిల్లా, మండల పరిషత్ షరతులకు లోబడి వేలంపాట ఉంటుందన్నారు. రూ.3,500 ధరావత్తు చెల్లించి వేలంలో పాల్గొనాలని తెలిపారు. మండల పరిషత్‌కు బకాయి ఉన్న కుటుంబ సభ్యులు, వ్యక్తులు, పాలకవర్గ సభ్యులు వేలం పాటలో పాల్గొనేందుకు అనర్హులన్నారు.

జాబ్‌కార్డు ఉన్నవారందరికీ ఉపాధి

మెళియాపుట్టి: జాబ్‌కార్డు ఉన్న ప్రతీ కుటుంబానికి 100 రోజుల ఉపాధి పని దినాలను పూర్తిచేయడమే ధ్యేయంగా సిబ్బంది పని చేయాలని, మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి పనులు తప్పనిసరిగా నిర్వహించాలని ఎంపీడీఓ చంద్రకుమారి అన్నారు. సోమవారం మెళియాపుట్టి ఉపాధి కార్యాలయంలో సిబ్బందితో సమీక్షించారు. ఎన్.ఎం.ఎం.ఎస్ యాప్ ద్వారా వేతనదారుల హాజరు వేయాలన్నారు. రెండుపూటలా పనులు చేయడం ద్వారా నిర్దిష్ట వేతనం లభిస్తుందని, కొలతల ప్రకారం పనులు చేయాలన్నారు. ఏపీఓ తెంబూరు రవి, ఈసీ ఆదినారాయణెడ్డి, సాంకేతిక, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

ఈ-క్రాప్ నమోదు పూర్తిచేయాలి

నరసన్నపేట: నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల్లో రబీ సీజన్‌లోని పంటలకు ఈ-క్రాప్ నమోదు ఈ నెల 18వ తేదీ నాటికి పూర్తి చేయాలని ఆర్‌బీకే ఇన్‌చార్జిలు, వీఏఏలకు వ్యవసాయ శాఖ ఏడీ రవీంద్ర భారతి అన్నారు. సోమవారం ఆమె మాట్లాడుతూ.. నరసన్నపేట, జలుమూరు, సారవకోట, పోలాకి మండలాల వీఏఏలు అందరూ శ్రద్ధగా ఈ-క్రాప్ పూర్తిచేయాలన్నారు.

ఈకేవైసీ తప్పనిసరి..

ఆమదాలవలస రూరల్: కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న పీఎం కిసాన్ పథకం ద్వారా లబ్ధిపొందే ప్రతీ ఒక్క రైతు తప్పనిసరిగా చేయించుకోవాలని ఏఓ మెట్ట మోహనరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు సీఎస్‌సీ సెంటర్, పీఎం కిసాన్ వెబ్‌సైట్‌ను ఉపయోగించి ఈకేవైసీ చేసుకోవచ్చునని తెలిపారు. మండలంలో 30 శాతం వరకు ఈకేవైసీ చేయించుకోని రైతులు ఉన్నారని, వీరంతా ఈ నెల 15వ తేదీలోగా ఈకేవైసీ చేయించుకోవాలన్నారు. రైతులు సమీపంలో గల రైతు భరోసా కేంద్రాల్లో తమ వివరాలను సరిచూసుకోవాలని సూచించారు.



మెళియాపుట్టి: దుప్పట్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఆమదాలవలస: కేక్ కట్ చేస్తున్న చింతాడ రవికుమార్

అందరివాడు సీఎం జగన్

- ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడిగా గుర్తింపు
- ప్రజాక్షేత్రంలో సుదీర్ఘపాదయాత్ర చేసిన ఘనత జగనన్నకే దక్కింది
- స్పీకర్ తమ్మినేని సీతారాం, ఎమ్మెల్యే రెడ్డి శాంతి, ప్రజాప్రతినిధులు



పాతపట్నం: ఆస్పత్రి కూడలి వద్ద కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

ఆమదాలవలస: సుదీర్ఘ పాదయాత్ర చేపట్టి, ప్రజల కష్టాలు తీర్చిన నేతగా సీఎం వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి కీర్తి గడించారని శాసనసభాపతి తమ్మినేని సీతారాం, ఎమ్మెల్యే రెడ్డి శాంతి, పలువురు ప్రజాప్రతినిధులు అన్నారు. జగనన్న పాదయాత్ర చేసి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఆమదాలవలస పట్టణంలోని డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్‌చేశారు. అనంతరం వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి స్పీకర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ చేసిన పాదయాత్ర గొప్ప చరిత్ర అని కొనియాడారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పనిచేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ అని అన్నారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్, పార్టీ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్ కుమార్, మాజీ వైస్‌ఫ్లోర్‌లీడర్ ఎ.ఉమామహేశ్వరరావు, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు బి.చిన్నంనాయుడు, సర్పంచ్‌లు చల్లా సింహాచలం, దశరథరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హామీలన్నీ నెరవేర్చారు..



ఎల్.ఎన్.పేట:కేక్ కట్‌చేస్తున్న ఎంపీపీ జ్యోతిలక్ష్మి, జెడ్పీటీసీ త్రినాథులు

పాతపట్నం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన ప్రజా సంకల్ప పాదయాత్ర మరిచిపోలేనిదని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత జగనన్నకే దక్కిందని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. సోమవారం పాతపట్నం ప్రభుత్వ ఆస్పత్రి కూడలి వద్ద ఉన్న దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద కేక్ కట్ చేశారు. అనంతరం వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. ఎంపీపీ దొర సావిత్రమ్మ, ఏఎంసీ వైస్ చైర్మన్ ఎం.తాతయ్య, వైస్ ఎంపీపీ ఎస్ ప్రదీప్, మండల ప్రత్యేకసలహాదారుడు ఎం.గణపతి, ఆలయ చైర్మన్ నూలు ఈశ్వరరావు, పార్టీ నాయకులు బి.నారాయణమూర్తి, గేదెల సూర్యం, మజ్జి జోగారావు, పనుకు మోహన్, ప్రహ్లాద పుల్లాయ్, ఎనుగుతల సూర్యం, తులుగు ప్రవీణ్, శ్రీధర్, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



ఆమదాలవలస: కేక్ కట్‌చేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

పాదయాత్రద్వారా ప్రజలకష్టాలు నేరుగా చూసారు

ఆమదాలవలస: ప్రజాసంకల్ప పాదయాత్ర ద్వారా రాష్ట్రంలో ప్రజలు పడుతున్న కష్టాలను సీఎం జగన్ మోహన్‌రెడ్డి నేరుగా చూశారని, నవరత్నాలతో పేదల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ నాయకుడు చింతాడ రవికుమార్ అన్నారు. ఆమదాలవలస పట్టణంలోని జగనన్న ప్రజా సేవా కార్యాలయంలో సోమవారం కేక్ కట్‌చేశారు. పార్టీ ఏర్పాటు చేసిన నాటి నుంచి ఎన్ని అడ్డంకులు, ఇబ్బందులు వచ్చినా వెనుకడుగు వేయలేదన్నారు. పార్టీ నాయకులు చిగురుపల్లి రవికుమార్, ఎం.ఈశ్వరరావు, ఎస్.వెంకటరావు, జి.గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

జనరంజక పాలనకు పునాది ప్రజాసంకల్ప యాత్ర

మెళియాపుట్టి: నాటి ప్రజాసంకల్ప యాత్ర నుంచి వచ్చినవే నేటి నవరత్నాలని జెడ్పీటీసీ గూడ ఎండయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు బైపోతు ఉదయ్ కుమార్, పల్లి యోగి అన్నారు. సోమవారం మండలంలోని ముకుందాపురం పంచాయతీ పరిధిలో గల రంగంవీధి, కాపుముకుందాపురం, ముకుందాపురం గ్రామాల్లోని గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేశారు. సర్పంచ్ భాస్కరరావు, గణేష్ ప్రధాన్, పార్టీ నాయకులు జయముని, రుషి, తేజారావు, రామరాజు, జనార్దన్, నాగేశ్వరరావు, ఎ.రాజు, రవీంద్రజెన్నా తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రతో ప్రజలకు చేరువైన జగనన్న

ఎల్.ఎన్.పేట: ప్రజా సంకల్ప పాదయాత్రతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు చేరువయ్యారని ఎంపీపీ రెడ్డి జ్యోతిలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు కిలారి త్రినాథులు అన్నారు. మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్‌చేసి స్వీట్లు పంచిపెట్టారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేశారు. మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు రెడ్డి రామారావు, పీఏసీఎస్ అధ్యక్షుడు కొల్ల కృష్ణ, పార్టీ నాయకులు శిమ్మ సాంబశివరావు, ఈగల చిన్నారావు, రెడ్డి సీతారాం, గాది కోటేశ్వరరావు, బలగ గోవిందరావు, కొల్ల లక్ష్మునాయుడు, ముగడ జనార్దన పాల్గొన్నారు.

గడపగడపలో ఆనందం



నరసన్నపేట: సంక్షేమ పథకాల బుక్‌లెట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



హిరమండలం: ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

- ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి

నరసన్నపేట: ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తుండటంతో ప్రతి ఇంటా ఆనందం కనిపిస్తోందని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు 97 రోజులు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించామన్నారు. 31 సచివాలయాల పరిధిలో 16 వేలకు పైగా ఇళ్లకు వెళ్లామని తెలిపారు. ప్రతి ఇంటికీ రూ.30 వేల నుంచి రూ.4 లక్షలకు పైగా సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరిందన్నారు. ఈ సంక్షేమం ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి వల్లే సాధ్యమైందన్నారు. గోకయ్యవలస, చేనులవలస, వీఎస్ పురం గ్రామాల్లో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యేతో పాటు వైఎస్సార్ సీపీ సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియ ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరించారు. వీఎస్‌పురం గ్రామానికి చెందిన చల్ల అప్పమ్మ, గుడ్ల జగన్నాథం తమకు పింఛన్ రావడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సమస్య పరిష్కరించాలని ఎంపీడీఓ మధుసూదనరావుకు ఎమ్మెల్యే ఆదేశించారు. సాంకేతిక లోపాల వల్ల వారికి పింఛన్ రావడం లేదని ఎంపీడీఓ తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రానికి, దానికి ఆనుకుని ఉన్న ఇళ్లకు రోడ్డు వేయాలని ఎమ్మెల్యేకు స్థానికులు కోరారు. గడపగడపకు నిధుల నుంచి రోడ్డు వేయాలని సర్పంచ్ పుట్ట ఆదిలక్ష్మికి సూచించారు. ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు, ఎంపీటీసీ పాపినాయుడు, యారబాడు సర్పంచ్ యాబాజి రమేష్, స్థానిక నాయకులు పుట్ట శ్యామ్‌సుందర్, చంచల శ్రీను, సాదు అప్పన్న, ఎం. సింహాచలం పాల్గొన్నారు.

నేడు యారబాడులో గడపగడపకు..

యారబాడు పంచాయతీ పరిధిలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ నిర్వహించనున్నారు. సర్పంచ్ యాబాజీ రమేష్ సోమవారం తెలిపారు. పార్టీ సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియ పాల్గొంటారన్నారు.

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

హిరమండలం: పార్టీలు, కులమతాలకు అతీతంగా అర్హులందరకీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. సోమవారం హిరమండలం సచివాలయం-3 పరిధిలో గల సుభలయ కాలనీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించి వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీన్ని నెరవేరుస్తున్నారన్నారు. అమ్మ ఒడి, వైఎస్సార్ చేయూత, విద్యాదీవెన, వసతి దీవెన, జగనన్న విద్యాకానుక, రైతు భరోసా, ఫించన్లు, నాడు-నేడు పథకాలతో కలిగే ప్రయోజనాలను వివరించారు. ఎంపీడీఓ బి.శైలజ హిరమండలం సర్పంచ్ సుందరమ్మ, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు మీసాల వెంకట రామకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు ఏవీ సురేష్, పీఏపీఎస్ డైరెక్టర్ అల్లు శంకర్‌రావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ..

సీఎం జగన్ ప్రజాసంకల్ప యాత్ర చేపట్టి నాలుగేళ్లు పూర్తి కావడంతో హిరమండలం మండల కేంద్రంలోని వైఎస్సార్ జంక్షన్ వద్ద వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే రెడ్డి శాంతి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.

ఆమదాలవలస అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

- స్పీకర్ తమ్మినేని సీతారాం



శంకుస్థాపన చేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస: స్థానిక పురపాలక సంఘం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, అందుకు తగిన చర్యలు చేపడుతున్నామని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. పట్టణంలోని మోనింగివారి వీధిలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.37.20 లక్షలతో నిర్మించనున్న పురపాలక పారిశుద్ధ్య వాహనాల భద్రతా భవన నిర్మాణ పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. ప్రధాన రహదారి అభివృద్ధి, సమగ్ర రక్షిత తాగునీటి సరఫరా పనులు, రెండు పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ సామాజిక ఆస్పత్రి పునర్ నిర్మాణం వంటి అభివృద్ధి పనులు పట్టణంలో చేపట్టామని తెలిపారు. త్వరలో టీటీడీ కల్యాణ మండపం ఏర్పాటు చేస్తామన్నారు. వైఎస్సార్‌సీపీ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్‌కుమార్, మాజీ వైస్ ఫ్లోర్ లీడర్ ఎ.ఉమామహేశ్వరరావు, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు బి.చిన్నంనాయుడు, పార్టీ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ దుంపల శ్యామలరావు, పార్టీ నాయకులు పొన్నాడ చిన్నారావు, బి.వి.రమణమూర్తి, ఎస్.రామారావు, బి.రాజు, మున్సిపల్ మేనేజర్, సిబ్బంది పాల్గొన్నారు.

అసాంఘిక శక్తులపై నిఘా

- సరిహద్దులో తనిఖీలు ముమ్మరం
- పాతపట్నం సీఐ వినోద్‌బాబు



పాతపట్నం: సంక్రాంతి నేపథ్యంలో అసాంఘిక శక్తులపై ప్రత్యేక నిఘా వేసినట్లు పాతపట్నం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.వినోద్‌బాబు తెలిపారు. సర్కిల్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరులతో ఆయన మాట్లాడారు. కోళ్లు, పొట్టేళ్ల పందేలు, పేకాట శిబిరాలు పూర్తిగా నిషేధించినట్లు వివరించారు. సారా అమ్మకాలు, తయారీ, రవాణా చేసినా సహించేది లేదన్నారు. యువత, ఆటో డ్రైవర్లు కచ్చితంగా వాహన నిబంధనలు పాటించాలని, మద్యం సేవించి, మితిమీరిన వేగం, అధిక సంఖ్యలో ప్రయాణికులను ఎక్కించడం వంటివి చేయకూడదన్నారు. పాతపట్నం పోలీస్ సర్కిల్ పరిధిలో పాతపట్నం, మెళియాపుట్టి స్టేషన్ పరిధిలో పండగ నేపథ్యంలో రాత్రిపూట పలుచోట్ల గస్తీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పాతపట్నం, మెళియాపుట్టి మండలాల్లో ఉన్న రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్‌లో సారా, గుట్కా ప్యాకెట్ల, ఒడిశా మద్యం అక్రమ రవాణాపై ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. పగటి పూట ట్రాఫిక్‌ను, అనుమానితులను, జేబు దొంగలను గుర్తించేందుకు సిబ్బందితో బీట్‌లను ఏర్పాటు చేశామన్నారు.

అనుమానితులు సంచరిస్తే 100కు, సమీపంలో ఉన్న పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలన్నారు. సంక్రాంతిని అన్ని వర్గాల ప్రజలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని అన్నారు.

పింఛన్ బకాయిలు అందజేత



లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న జెడ్పీటీసీ లోలుగు కాంతారావు

పొందూరు: మండలంలోని లోలుగు గ్రామానికి చెందిన 12 మంది లబ్ధిదారులకు పింఛన్ బకాయిలను (చెక్కు) జెడ్పీటీసీ లోలుగు కాంతారావు సోమవారం అందించారు. గత టీడీపీ ప్రభుత్వం హయాంలో బతికున్నవారిని చనిపోయారని, వలసలు వెళ్లిపోయారని, ప్రభుత్వ ఉద్యోగులు ఆ కుటుంబంలో ఉన్నారని, ఇలా పలు కారణాలంతో అర్హులైన వారికి అర్థాంతరంగా పింఛన్లను నిలుపుదల చేశారు. వారంతా కోర్టును సంప్రదించడంతో వారిలో పది మందికి రూ.50 వేలు చొప్పున, మరొకరికి రూ.46 వేలు, ఇంకోకరికి రూ.42 వేలు పింఛన్ మంజూరైంది. వారంతా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీటీసీ లక్ష్మునాయుడు, సెక్రటరీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ



ఆమదాలవలస: గర్భిణులకు భోజనం వడ్డిస్తున్న సేవాసమితి ప్రతినిధులు

ఆమదాలవలస: పట్టణంలోని మోనింగివారి వీధిలో గల అర్బన్ హెల్త్ సెంటర్‌లో 60 మంది గర్భిణులకు మెట్టక్కివలసలోని భగవాన్ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో అమృత ఆహారం (పౌష్టికాహారం) అందజేసినట్లు సమితి కన్వీనర్ ఎ.గజపతిరావు, వైద్యురాలు బి.నమ్రతాప్రియ సోమవారం తెలిపారు. ప్రతీనెల 9న ప్రధానమంత్రి మాతృత్వ యోజనలో భాగంగా ఆస్పత్రికి వస్తున్న గర్భిణులకు భోజనాన్ని అందిస్తామన్నారు. సత్యసాయి జిల్లా మెడికల్ ఇన్‌చార్జి డాక్టర్ పి.తాతయ్యలు, ఫార్మాసిస్ట్ చింతాడ వరుణ్‌కుమార్, స్టాఫ్‌నర్స్‌లు, వైద్య సిబ్బంది, సత్యసాయి సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

పొందూరు: స్థానిక ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిలో పొందూరు సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో ఉచితంగా ఫుడ్ ప్యాకెట్లను సోమవారం పంపిణీ చేశారు. 27 మంది గర్భిణులు, రోగులకు భోజన పాకెట్లతోపాటు పండ్లు అందజేశారు. సత్యసాయి సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

నేడు టాలెంట్ టెస్టు

సారవకోట: మండలంలోని అలుదు గ్రామంలో బుధవారం విజయాంభికా యువజన సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు మంగళవారం టాలెంట్ టెస్టు నిర్వహించనున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు చల్లా ఆనందరావు సోమవారం తెలిపారు. వివేకానంద జయంతి పురస్కరించుకుని రుద్రపంక్తి విజయకుమార్ జ్ఞాపకార్థం టాలెంట్ టెస్టు, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనేవారు సాయంత్రం 5 గంటల్లోగా రూ.10 ప్రవేశ రుసుం చెల్లించాలన్నారు. ఫోన్ 9704715741 నంబర్‌ను సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

కొత్తూరు: అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే సీఎం జగన్‌మోహన్ రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో నూతనంగా మంజూరైన పింఛన్లను సోమవారం పంపిణీ చేశారు. ఎంపీడీఓ ఎం.లావణ్య అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మండలంలో నూతనంగా 279 మందికి జనవరిలో పింఛన్లు మంజూరయ్యాయన్నారు. మండలంలో 11 వేల మందికి అన్ని కేటగిరిలకు చెందిన పింఛన్లు అందుతున్నట్లు చెప్పారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకే టీడీపీ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సారిపల్లి ప్రసాదరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు చింతాడ సూర్యనారాయణ, ఏఎంసీ చైర్‌పర్సన్ గోగుల మాధవి, సర్పంచ్ కుంచాల రత్నాలు, ఎంపీటీసీ సభ్యురాలు గండివలస రత్నకుమారి, వ్యవసాయ జిల్లా సలహా కమిటీ సభ్యుడు లోతుగెడ్డ తిరుపతిరావు, గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ తోట నందకుమార్, పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.




కొత్తూరు: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

ప్రజాసంక్షేమానికి పెద్దపీట

సరుబుజ్జిలి: ప్రభుత్వంలో ప్రజాసంక్షేమానికి పెద్దపీట వేయడం జరుగుతుందని మండల ప్రత్యేకాహ్వానితుడు కిల్లి వెంకటగోపాల సత్యనారాయణ తెలిపారు. మండలంలో కొత్త మంజూరైన పింఛన్లు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో పంపిణీ చేశారు. ఎంపీడీఓ పీవీ మురళీమోహన్‌కుమార్, వైఎస్సార్‌సీపీ నాయకులు అత్తులూరి రవికాంత్, బొడ్డేపల్లి హరి, పున్నపురెడ్డి తవిటినాయుడు, సిరిపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీ

సారవకోట: మండలంలోని అలుదు పంచాయతీకి ఇటీవల మంజూరైన పింఛన్లను సర్పంచ్ సాగిపల్లి దండాశి, వైఎస్సార్‌సీపీ నాయకులు వరుదు వంశీకృష్ణ సోమవారం అందజేశారు. సచివాలయంలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. అలాగే కూర్మనాథపురం పంచాయతీలో సర్పంచ్ బొడ్డెపల్లి భానుమతి, వైఎస్సార్‌సీపీ నాయకుడు బొడ్డేపల్లి సుధాకర్ ఆధ్వర్యంలో పింఛన్లు పంపిణీ చేశారు. పంచాయతీ కార్యదర్శి మల్లేషు, పార్టీ నాయకుడు కల్యాణం శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



సారవకోట: అలుదులో పింఛన్లు అందజేస్తున్న సర్పంచ్, వైఎస్సార్‌సీపీ నాయకులు



సరుబుజ్జిలి: పింఛన్లు పంపిణీ చేస్తున్న వెంకటగోపాల సత్యనారాయణశాంతి

యువత సన్మార్గంలో పయనించాలి

- అహోబిళం చినజీయర్ స్వామి

సారవకోట: దేశంలో యువ శక్తి అధికంగా ఉందని, సన్మార్గంలో పాయనించాలని అహోబిళం చిన జీయర్ స్వామి అన్నారు. సోమవారం మండలంలోని చీడిపూడి గ్రామంలో గల కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న ధనుర్మాస ఉత్సవాలను సందర్శించారు. అనంతరం అక్కడి భక్తులకు పలు ఆధ్యాత్మిక, సామాజిక ప్రవచనాలు బోధించారు. యువత వివేకానందుడిని ఆదర్శంగా తీసుకుకోవాలని పిలుపునిచ్చారు. ధనుర్మాసంలో గోదాదేవికి ఆరాధన చేయడం వల్ల శుభాలు కలుగుతాయన్నారు. హనుమాన్ వ్యాయామ శాలలను ఏర్పాటు చేయడానికి స్థలాలు సేకరిస్తున్నామని, దాతలు ముందుకు రావాలన్నారు. ఆలయ అర్చకులు రామానుజాచార్యులు, ఆలయ ధర్మకర్తలు గేదెల బాలకృష్ణ, గేదెల కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అహోబిళం చిన జీయార్ స్వామి